11707880I

ప్రేమస్వరూపులారా!

మానవుని దివ్యజీవితము తనగుణముల పైననే ఆధారపడి వున్నది. మానవుని పరిణామము విశ్వపరిణామముగా భావించాలి. మానవుడు మారినప్పుడే ప్రపంచము మారుతుంది. వ్యక్తి మంచివాడైనప్పుడే సమాజము కూడా మంచిదిగా రూపొందుతుంది.

సమాజము యొక్క బయటి పరిస్థితులను మాత్రమే మనము ఆధారముగా తీసుకుంటున్నాము. రాజకీయముగా, ఆర్థికముగా, సామాజికముగా, భౌతికముగా కూడా మనము బాహ్య పరిస్థితుల ప్రభావాన్ని అనుసరిస్తూ వస్తున్నాము. ఈ పరిణామములు మాత్రమే చాలవు. మానసిక పరిణామము, ఆధ్యాత్మిక పరిణామము అత్యవసరము.

మానవుడు యీనాడు ఆశించవలసినది దీర్ఘజీవితము కాదు. దివ్యజీవితాన్ని ఆశించాలి. పొడిగించుకొనవలసినది జీవితము కాదు, గుణాన్ని పొడిగించుకోవాలి. పొడిగించేను జీవితము కాలాధీనము. బలపరచుకోవలసినది గుణము. కనుక వ్యక్తి యొక్క దివ్యశీలత అంతా గుణముల పైననే ఆధారపడి వుంటున్నది. ఈ సత్యాన్ని మరచి, బాహ్యసంబంధమైన పరిణామములను, పరివర్తనలను ఆశిస్తున్నాము. లోకమునకు దిక్కెవరని యక్షుడు ప్రశ్నించగా సజ్జనుడే యీ లోకమునకు దిక్కు అని ధర్మజుడు చెప్పాడు. సజ్జనులైన గుణవంతులే యీ లోకమున లేకుండిన ప్రపంచము దిక్కుమాలిన ప్రపంచముగా రూపొందుతుంది. కనుక యీనాడు గురువుల కంటె శిష్యులు వుత్తమోత్తములుగా వుండాలి. కాని యీనాటి శిష్యులు గురువులు యీ విధముగా ప్రవర్తించటము లేదు. ఈ నాటి శిష్యులయందు స్వార్థము, స్వప్రయోజనము నిండి వుంటున్నాది. దీనికి అనుగుణముగానే గురువులయందు స్వార్థము, స్వప్రయోజనము తాండవమాడుచున్నది. కేవలము తమ అభీష్టము నెరవేర్చుకొనే నిమిత్తమై శిష్యులు గురువులను ఆశ్రయిస్తున్నారు. తమ అభీష్టములు నెరవేరిన సంతృప్తి చెందుతున్నారు. నెరవేరక పోయిన దీనికి విరుద్ధమైన పరిణామములు పొందుతున్నారు. గురువులతో విశ్వాస రాహిత్యతత్వానికి సిద్ధమవుతున్నారు. ఈ విధముగా గురుశిష్యులయందు సన్నిహిత సంబంధమనేది అభివృద్ధి కావటం లేదు. ముఖ్యముగా యీనాటి శిష్యులు తమ అభివృద్ధిని మాత్రమే ఆశించి మానసిక సంబంధమైన పరిణామములకు యే మాత్రము లక్ష్యము లేక కేవలము భౌతికమైన మార్పులను మాత్రమే ఆశిస్తున్నారు.

వైరాగ్యమనేది కేవలము ఒకరి వుపదేశముల వలనగాని, ఒకరి ప్రోత్సాహము వలనగానీ వచ్చేది కాదు. ఎన్ని ఉపన్యాసములు విన్నప్పటికిని, ఎన్నిగ్రంథములు చదివినప్పటికి, ఎన్ని ప్రబోధలు చేసినప్పటికిని అది లోపలనుండి ఆవిర్భవించవలసినదేగాని బయట నుండి వచ్చునది కాదు. శుద్ధోదనుడు తన కుమారుడైన బుద్ధునకు వైరాగ్యము రాకుండా వుండే నిమిత్తమై ఎన్నో కట్టుబాట్లు చేయించాడు. కానీ వైరాగ్యము రాక తప్పలేదు.

117078802

రాకన్ మానవు హాని వృద్ధులు మహారణ్యంబునన్ దాగినన్
పోకన్ మానవు దేహ మెవ్విధమునన్ పోషించి రక్షించినన్

సిద్ధార్థునకు వైరాగ్యము రాకుండుటకు యెన్నివిధముల ప్రయత్నించి నప్పటికిని బుద్ధునకు వైరాగ్యము రావటము, యిల్లు వీడటము, సర్వసంగ పరిత్యాగి కావటము జరుగుతూ వచ్చింది.

విద్యార్థులారా! మన జీవితము అన్నమయమైన జీవితము కాదు. ఆత్మమయమైన జీవితము మనది. అన్నమయమైనదే జీవితమని భావించువాడు అజ్ఞాని. ఆత్మమయమైన జీవితమే జీవితమని భావించువాడు విజ్ఞాని. రంతిదేవుడు చెప్పాడు, స్వామీ కేవలము అన్నమయ జీవితాన్ని ఆశించువాడు పాపి. ఆత్మమయ జీవితాన్ని ఆశించువాడు గోపి! కృష్ణచైతన్య పూరి జగన్నాథుని వద్దకు వెళ్ళాడు. అతను చక్కని యువకుడు. జగన్నాథునితో యీవిధముగా అన్నాడు 'జగన్నాథా! నీవు కేవలము జగన్నాథుడవే కాదు. విశ్వనాథుడవు. ప్రాణనాథుడవు. జీవనాథుడవు. యీ దేహనాథుడవు. జగత్తుకే నాథుడవు. నీవు యేమైనా చేయగలవు. నేను యోగబలమును ఆశించను. కండబలము నాకవసరము లేదు. అర్థబలము నాకవసరము లేదు. నీ యొక్క ప్రేమ బలమే నాకు నిజమైన బలమన్నాడు. ప్రేమబలమే నిజమైన బలము. సర్వబలములు దుర్బలములు అన్నాడు కనుక భగవంతుని వద్ద మనకు కోరవలసినది ప్రేమ బలము ఒక్కటి మాత్రమే. ప్రేమబలము ఒక్కటుంటే సర్వబలములు చేకూరుతాయి. కోరవలసినది సిరికాదు. హరిని కోరాలి. మనము ఆశించవలసినది సిరిపతి కాదు లక్ష్మీపతిని. ధనమును రాసులుగా పోసుకున్నవాడు కాదు మహారాజు. సర్వసంగ పరిత్యాగియే మహారాజు. ఉత్తర భారతదేశములో సాధువులను, సన్యాసులను చూచినప్పుడు మహారాజ్ మహారాజ్ అని సంబోధిస్తూ వుంటారు. సర్వసంగ పరిత్యాగులే మహారాజులని వారి ఉద్దేశ్యము. సిరిసంపదలలో తులతూగటము కాదు నిజమైన భోగము. దైవప్రేమతో, దైవచింతనతో కాలము గడపటమే నిజమైన యోగము.

బ్యాంక్ క్యాషియర్ దగ్గర చాలా డబ్బు వుంటుంది. కట్టలు కట్టల నోట్లు అతని స్వాధీనములో వుంటాయి. కాని అది తన డబ్బు కాదు. అదే విధముగ యిచ్చుకొన్నది మరల గాని పుచ్చుకొన్నది మనది కాదు. త్యాగేనైకే అమృతత్వమానసుః. త్యాగమునందే నిజమైన అమృతత్వము మనకు కనబడుతుంది. కనుక చైతన్యుడు ద్వాదశాక్షర మంత్రము నాకు నిజమైన ప్రాణమని నా-కు-ది-క్కు-భ-గ-వం-తు-డు-ఒ-క్క-డే. ఇది పన్నెండు అక్షరముల ద్వాదశాక్షర మంత్రము. అతనే నా హృదయవాసి. ఎందుకనగా మమాత్మా సర్వభూతాంతరాత్మ' అన్నాడు. నా ఆత్మయే సర్వభూతములందు ఆత్మస్వరూపముగా వ్యాపించియున్నది. అతనే హృదయేశుడు. ఇతనే పురుషోత్తముడు. పురుషోత్తముడనగా కేవలము [illegible] పర్యంతము దేహమందు సంచరించువాడే పురుషోత్తముడని అర్థము. పురమనగా దేహము. దేహమనే పురమును సర్వవిధములుగా రక్షిస్తూ, పోషిస్తూ, అన్నివిధములా దానిని సంరక్షిస్తూ వస్తున్నాడు. అంతే యీ పురుషోత్తముడు దేహమునందు మా

11707880౩

ప్రేమ, మూడున్నర మూరలున్న దేహమునందు మాత్రమే వున్నాడని భావించ రాదు. భగవంతుడు త్రిలోకములందు వుంటున్నాడు. త్రికాలములందు వుంటున్నాడు. ఈ విధమైన దైవత్వాన్ని మనము హృదయ స్థాయి యందు స్థాపించుకోటానికి ప్రయత్నించాలి.

మనము యీనాడు కర్మల ద్వారా అనేక సంపదలను ఆర్జిస్తున్నాము. కర్మలే అస్థిరమైనప్పుడు కర్మఫలమైన సంపద స్థిరముగా ఎట్లుండగలుగుతుంది. అవన్నియు కూడా అనిత్యములే. అసత్యములే. అని చెప్పింది భగవద్గీత. నిత్య సత్యమైన దైవత్వము ఒక్కటే. ఇలాంటి తత్వాన్ని మనము యీనాడు విస్మరిస్తున్నాము. మన యొక్క మానసిక తత్వము యేదో నమ్మినట్లుగా, యేదో ఆరాధన చేసినట్లుగా, విశ్వసించినట్లుగా మనము భావిస్తున్నాము. ఇది కేవలము యద్భావం తద్భవతి అన్నట్లుగా మన భావములను పురస్కరించుకొని మనము ఫలితములను అందుకోగలుగుతున్నాము. మనము బాహ్యరూపముగా అనేక విధములుగా చెప్పవచ్చు, కొన్ని ప్రదర్శించవచ్చు. కానీ భగవంతునకు నీ భావాన్ని మూసి పెట్టటం సాధ్యము కాదు. నేను పరమ భక్తుడనని చెప్పవచ్చును. అన్నివిధముల భగవంతుని సంతృప్తి పరచే కోసము కావలసినన్ని మాటలాడవచ్చును. కాని మన మనసుకు మనము, మన conscience కు మనము తృప్తిగా వుంటున్నదా అని విచారించాలి. అన్నమాచార్యులు యిదే విధముగా భగవంతుని ప్రార్థించి నేనే నా సర్వస్వమని అనేక పాటలు వ్రాసాడు. కట్టకడపటికి తన యదార్థమును గుర్తించుకున్నాడు. మాటలతో భగవంతుని మోసగిస్తున్నానని ఒక్కతూరి పరితాపము చెందాడు. మన గ్రంథముల చేతను, మన మాటల చేతను భగవంతుని సంతృప్తి పరచలేము. మన చదువుల చేతను, మన పాండిత్యము చేతను, మన యుక్తుల చేతను, మన బీశక్తి చేతను భగవంతుని సంతృప్తి పరచటము సాధ్యము కాదు. 'ఎంత మాత్రమున ఎవ్వరు తలచిన అంత మాత్రమే నీవు' అని అన్నమాచార్యుడు అన్నాడు. ఓ భగవంతుడా ఏ ఒక్క భావములో ఎవరు తలస్తున్నారో అంత మాత్రమే నేను వుంటున్నావు. అంతకు మించి పోవు. మనము ఎంత పాత్ర తీసుకొని సముద్రములో ముంచుతామో అంత నీరే ఆపాత్రలో ప్రవేశిస్తుంది

చిన్న చెంబులో ముంచినగాని
ఎన్ని సముద్రముల్ ఈదినగాని
కడవెంతో రా నీరంతే రా
కావాలన్నను ఎక్కువ రాదు రా
కర్మదాట వశమా! నరుడా! కర్మదాట వశమా!
ఘనపాఠంబులు చదివినగాని
కులదేవతలను కొలచినగాని
కారడవులకే పోయినగాని
కఠిన తపస్సుల చేసినగాని
కర్మదాట వశమా! నరుడా! కర్మదాట వశమా!

117078804

మన క్రియలు పవిత్రమైనవిగా వుంటుండాలి. వాని వలన మనము కావలసినంత ఫలితాన్ని పొందగలము. ఎట్టి పిండో అట్టి రొట్టె. ఎట్టి తిండో అట్టి త్రేపు. అదే విధముగనే మనము మంచి కర్మలలో ప్రవేశించాలి. ఆదర్శాన్ని నిరూపించే నిమిత్తమై ఆవిర్భవించినది మానవ జన్మ అనే సత్యాన్ని నిరూపించాలి.

ప్రేమ స్వరూపులారా! మానవ జీవితము ఉత్కృష్టమైనది. సౌజన్యమైనటువంటి పవిత్రమైనది. సార్థకమైనది. ఈ నాడే మనము తరించకపోతే యేనాడు మనము తరించగలము? తల నిండుకు తలంపులను నింపుకొని దైవమును ప్రార్థించి, అనుగ్రహముతో నింపుమంటే సంపూర్ణముగా నింపగలడు.

ఏమి లేని బుఱ్ఱలోన యేమైనను చేర్చవచ్చు
ఏవేమో నిండియున్న బుఱ్ఱ నింప వీలగునా
తల బుఱ్ఱది ఖాళీగాక యిల సుకృతము నిండునగునా?

మనము మొట్టమొదట అనవసరమైన తలంపులను పెంట్లపెంయుటు నిర్మూలము గావించాలి. తలను ఖాళీ చేయాలి. అప్పుడే సుకృతము దానిలో నింపటానికి వీలవుతుంది. నేను మానవుడనని అన్ని చూచి అహంకార పడుతున్నారు. కానీ ఆకారములో మానవులమేగాని ఆచారములో మానవత్వమే లేదని మనము గుర్తించుకోవాలి. ఆకారము వుండినంత మాత్రమున మానవుడని చెప్పుటకు వీలులేదు.

ఆకు పచ్చ పక్షులన్ని చిలుకల వలె పలుకునా?
పూవులపై వాలెడు పురుగులు తుమ్మెదలగునా?
పులి చర్మము గప్పినట్టి గాడిద తా పులియగునా?
ఏనుగంత బలిసి యున్న పంది యేనుగగునటయ్యా!

కనుక ఆకారాన్ని మాత్రమే మనము దృష్టియందు వుంచుకొనరాదు. మన యొక్క మానవ ధర్మాన్ని మనము చాటటానికి ప్రయత్నించాలి. మానవత్వాన్ని మనము నిరూపించాలి. మన ప్రోగ్రామన్ క్వాలిటీని మనము సరియైన దానిలో ప్రవేశపెట్టాలి. కనుక మానవత్వము యొక్క సత్యాన్ని మనము ప్రవృత్తిలో నిరూపించాలి. ఇలాంటి దివ్యమైన అవకాశము లభించినందుకు మనము కాలమును వ్యర్థము చేయరాదు. ఇలాంటి అవకాశమును లోకమునకు సంబంధించిన విద్యలతో పాటు ఆత్మ యొక్క చింతన కూడా చేసి అంతర్ముఖమైన ఆనందమును పొందటానికి తగిన ప్రయత్నము చేయాలి.

జగతిని జీవించువాడు మనుజుడు కావలె మొదట
ఆత్మ విద్య నేర్చి యిచట ఆత్మను గనుగొనుట
రాజయోగమునకు బాట యిదియె స్మృతులు చెప్పుమాట

మనము రాజయోగులము. రాజయోగులమనగా కర్తవ్యకర్మల నాచరిస్తూ, దాని ఫల నిమిత్తము ఆశించకుండా లోకక్షేమాన్ని సమాజము యొక్క అభివృద్ధిని మనము ఆదర్శప్రాయముగా నిరూ

...ంచాలి. అదియే జనక మహారాజు చేసిన తపస్సు.

భక్తితోడ భగవంతుని తలచుచు
నిత్యధర్మములు నిర్వర్తించిన
అట్టి జనకునకు రాజయోగమున
అందరాని మోక్షంబు అందెనే.

భక్తితోడ భగవంతుని తలచుచు, నిత్యధర్మములు నిర్వర్తించుచున్న అదే రాజయోగము. అని జనకుడు నిరూపించాడు. నీ కర్తవ్యమైన విద్యలు నేర్చుచు, బాహ్యసంబంధమైన జీవితములో నీ ఆదర్శములను నిరూపిస్తూ, అంతర్ముఖమైన ఆత్మానందమును అనుభవిస్తూ రావాలి. అదియే విద్యార్థులయొక్క ప్రథమ కర్తవ్యము.

మానవ పరిణామమే విశ్వపరిణామము. కనుక మానవుడు పరిణామము చెందితే లోకమంత పరిణామము చెందుతుంది. కానీ ఈనాటి మానవుడు తిండికి తయార్ పనికి పరార్ అవుతున్నారు. కర్మాచరణను చేసే వారిని గమనించి అన్నమే వారిని వెతుక్కుంటూ వస్తుంది. పని చేయని సోమరిపోతు అన్నాన్ని వెతుక్కుంటూ పోతాడు. అన్నాన్ని వెతుకుతూ పోయేవాడు సోమరి. ఎవరినైతే అన్నం వెతుక్కుంటూ వస్తుందో వాడే కర్మజీవి. కర్మాచరణ చేత మనకు ఏమాత్రము లేశమైనా లేదు. తిండి నిమిత్తమై మనము కొంచమాత్రము ప్రాకులాడ నక్కరలేదు. చేతులు ఎంత నక్కర లేదు. రెండు చేతుల నిచ్చాడు. ఒక్క పొట్ట. చేతులు నిండుగా పని చేస్తే పొట్ట నిండుతుంది. మనము రెండు చేతులకు రెస్టు ఇస్తున్నాము. మనము కర్మజీవులము కావాలి. అదే మన సంస్కారము. ఈ కర్మతత్వాన్ని మనము చక్కగా గుర్తించుకున్నప్పుడు, మన ధర్మాన్ని మనం దక్షతో ఆచరించటానికి వీలవుతుంది.

అదియే బ్రహ్మసూత్రములో మొదటి సూత్రము. అథాతో బ్రహ్మ జిజ్ఞాస. అథాతో బ్రహ్మ జిజ్ఞాస అన్నారు. ఈ నాలుగు పదములలో తత్వము జీవతత్వములో ఇమిడి వుంటున్నది. కనుక మనము ఈనాడు సృష్టినంతనూ విలక్షణముగా చూడాలి. మన చరిత్ర సలక్షణం కావాలి. మన దేహతత్వము అలక్షణం కావాలి. ఒకటి విలక్షణం. రెండవది సలక్షణము. మూడవది అలక్షణము. సృష్టి విలక్షణము. ఇదంతా భగవంతుని స్వరూపమని గుర్తించాలి. అదే విశ్వం విష్ణు స్వరూపం. జగత్తంతా విష్ణు స్వరూపంగా మనం గుర్తించాలి. మన చరిత్ర సలక్షణము. మన చరిత్ర యిత్తరూ వేలెత్తి చూపించకుండా దోషరహితముగా, తెల్లగా వైట్ పేపరు వలె వుండాలి. తెల్లటి గోడపైన చిన్న మచ్చ వేసినా అది కనిపిస్తుంది. అదే విధముగా మన హృదయము సలక్షణమైన హృదయముగా వుంచుకుంటూ దేహము అలక్షణం అవుతుంది. అప్పుడు దేహ భ్రాంతులతో కూడిన కోరికలతో మనము మునిగిపోము. దేహము అత్యవసరమే. అదే ఒక పనిముట్టు. ఈ పనిముట్టు ద్వారానే మనము పవిత్రమైన స్థానాన్ని చేరాలి. దానికి తగిన ఆహారమును, దానికి తగిన అనుకూలములను మనము తప్పక చూడవలసిందే. అయితే లక్ష్యమెక్కడైనా? విలక్షణము పైన లక్ష్యము వుంటుండాలి. అట్లు లేకుండా విలక్షణమును అలక్ష

11TO78806

...గా చేసుకొని, సలక్షణమును అవలక్షణముగా తీసుకొని మనము మాత్రము లక్షణంగా వుండాలంటే అది సాధ్యమయ్యేపనా! ఇలాంటి జీవితము ఏ విధంగా ఉంటుందంటే చక్రాలు లేని రథము. నీరు ఎరువు లేని పంట. సింధూరం లేని వనిత. గుణము లేని మానవత్వము ఇది సర్వము వ్యర్థము అన్నారు.

ఈ నాడు మనకు బ్రహ్మ జిజ్ఞాస ఏ విధముగా కలుగుతుంది. ధర్మ జిజ్ఞాసలో ఎంతకాలము ఆరితేరినప్పుడు బ్రహ్మ జిజ్ఞాస మనకు లభిస్తుంది. మనకు ధర్మ జిజ్ఞాస ఎప్పుడు లభిస్తుంది? మనము కర్మ జిజ్ఞాసలో ఎప్పుడు పరిపూర్ణులము అవుతామో అప్పుడే ధర్మ జిజ్ఞాస లభిస్తుంది. అందువలన అథాతో కర్మ జిజ్ఞాస అథాతో ధర్మ జిజ్ఞాస, అథాతో బ్రహ్మ జిజ్ఞాస అన్నారు. అనగా కర్మము నుండి ధర్మము, ధర్మము నుండి బ్రహ్మము రావాలి. కనుక మనము కర్మలయందు, ధర్మముల యందు పరిపూర్ణ విశ్వాసము కలిగి వుండాలి. ఈ ధర్మమును అనుసరించుటకు తగిన మనోవాక్కాయ కర్మలను మనము పోషించుకోవాలి. ఈ ధర్మమే మన జన్మకు సరియైన లక్ష్యము. అందువలనే భగవంతుడు ధర్మ స్వరూపుడు. రామో విగ్రహవాన్ ధర్మః అన్నారు.

భగవంతుడు ప్రేమ స్వరూపుడు. ప్రేమయే దైవము. దైవమే ప్రేమ. కనుక మనము ఈ ప్రేమ ధర్మము లందు పరిపూర్ణమైన విశ్వాసమును అభివృద్ధి పరచుకోవాలి. ఈ ధర్మము నాచరించ వలసిన విద్యార్థులుగా మీరు వుంటున్నారు. విద్యార్థులు గట్టిగా పాటించ వలసిన ధర్మాలు వుంటున్నాయి. ఇది పవిత్రమైన వయస్సు. ఈ వయస్సును మనము చెడగొట్టుకుంటే జీవితమంతా చెడగొట్టిన వారమవుతాము. మొదలు చక్కగా వుంటే చెట్టంతా చక్కగా వుంటుంది. మొదలు సొట్టపోతే చెట్టంతా సొట్టపోతుంది. కనుక ఈ పవిత్రమైన వయస్సునందు ఎట్టి దుర్భావములకు గాని, ఎట్టి దుశ్చింతలకు గాని సాధ్యమైనంత వరకు అవకాశము ఇవ్వకుండా చూచుకోవాలి. అయితే కొన్ని తలంపులు వస్తాయి. తలంపులు వచ్చి వెళ్ళిపోతుంటాయి. ఆ తలంపులకు నీ దేహాన్ని కనెక్ట్ చేయకూడదు. థాట్స్ వస్తుంటాయి, పోతుంటాయి. ఈ థాట్స్‌ను దేహము అనుసరిస్తే నెగటివ్, పాజిటివ్ చేరినట్లుగా అది క్రియారూపము ధరిస్తుంది.

విద్యార్థులారా! ఏ తలంపులు వచ్చినప్పటికిని దానికి ఒక టైము ఇవ్వండి. థాట్స్ వచ్చిన తక్షణమే actionలో పెట్టకండి, టైము తీసుకొని ఇది good or bad అని విచారణ చేయండి. అప్పుడు thoughts చల్లబడిపోతాయి. కనుక మనకు ఏ thoughts వచ్చినప్పటికి మంచిగాని చెడ్డగాని వాటిని మనము క్రియారూపములో పెట్టరాదు. కాని ఈ వయస్సులో రక్తం వేడిగా వుంటుంది. ఈ వేడిరక్తము మనలను మరింత దుర్బలము గావిస్తుంది. ఈ మనస్సు చెప్పినట్లు వినేటువంటిది కాదు. ఈ మనస్సు యొక్క తత్వము ఎప్పుడూ చంచలత్వమే.

మనసా కచో నిలువదాయె ఏమి పాపమో
మర్కటుపై తిరుగసాగె ఏమి శాపమో
ఇది నాది అది నాదను తాపత్రయ మెక్కువాయె
నిలకడన్నదే లేక నిధిపైనే మనసాయె

110718801

మనసాకచే నిలువదాయె ఏమి పాపమో
మర్కటమ్మై తిరుగసాగె ఏమి శాపమో.

పాపములుగాని, శాపములుగాని ప్రార్థనలతో అన్నీ నిర్మూలమవుతా యి. మనము సుగంధముతో కూడిన భావాలను భగవంతునకు అర్పితము చేయాలి. హృద యాన్ని పుష్పముగా చేసుకోవాలి.

మల్లెపూవులాంటి మనసు
నీ పదముల కర్పితము
కలకాదు నిజము
జీవితమె సమర్పితము
మల్లెపూవులాంటి మనసు
నీపదముల కర్పితము

ఇలాంటి ప్రార్థనలతో హృదయమును పవిత్రము గావించుకున్నప్పుడే ఈ దివ్యత్వము, పవి త్రము యేకమై మానవత్వమన్నది మారి దైవత్వముగా రూపొందుతుంది. కానీ మన జీవిత ములో తెలిసో తెలియకో అనేక పొరపాట్లు పడుతూ వుంటాం. మనము దానినంతా మరచిపోవా లి. Past is past forget the past. Future is not sure. do not brood over future. Live in the present. వర్తమానమును మనము ordinary present గా కా కుండా omnipresent గా చూసుకోవాలి. Past results present లో వుంటున్నాయి. Future results కూడా Present లో వుంటున్నాయి. ముందేమి చేశామో దాని result ఇప్పుడు వుంటున్నది. ఇప్పుడేమి చేస్తామో అదే భవిష్యత్తులో ఫలితము వస్తుంది. కనుక మ నము Presentను అతి పవిత్రముగా వుపయోగపెట్టాలి. ఇదే విద్యార్థులు చేయవలసిన ముఖ్యమైన సాధన.

ఈ విధమైన దానిలో మీ చిత్తమును భగవంతునకు అర్పితము గావించి శాస్త్రం చెప్పినట్టుగా సరెండర్, అనగా శరణాగత తత్వాన్ని పెంపొందించుకోవాలి. ఇది చాలా ఈజీ పాత్. ఇది చాలా సులభమైనది. ఇది చాలా సున్నితమైనది. ఇది చాలా సు లభమైనది. ఇది చాలా సునాయాసమైనది. మీరు surrender చాలా కష్టమని భావిస్తున్నా రు. కాని అది మీ భావములో కష్టముగాని అది చాలా సులభమైనది. డబ్బుతో కూడిన పర్సు నీ చేతిలో వుండినంత వరకు నీకు భయమే, భయమే. ఆ డబ్బు నీకు బ్యాంకులో పెడితే భయ ము వుండదు. ఎంతసులభమము. దగ్గరపెట్టుకున్నంత వరకు నీకు భయమే. ప్రమాదమే. కనుక భగవంతుని grace అనే బ్యాంకులో దీనిని deposit చేయి. నీకు భారము తగ్గింది. భ యము పోయింది. ప్రమాదము యేమాత్రము వుండదు. సుఖమైన దానిని వదలిపెట్టి కష్ట మైనదానికోసం నీవు ప్రవేశిస్తున్నావు. కనుక భగవంతునికి అర్పించుట అన్నది చాలాసులభమైన మార్గము. కాని దీనికి ఒకటి అడ్డుతగులుతున్నది. ఏమిటది? అహంకారము, ఆయిష్టా

117078808

[illegible] నాయిల్లే, నా డబ్బే అని బ్యాంకులో పెట్టటానికి భయపడుతున్నావు. నీవు నాది నాది అని చెప్ప అవసరంలేదు. అది నీదే! నీవు నాది నాది అని చెప్ప నవసరం లేదు. అది నీదే. భద్రము మాత్రం బ్యాంకు వారిది. నీవు cheque లో sign చేస్తే వారు నీకు డబ్బు ఇస్తారు. ఎప్పుడైనా నీవు తీసు కొనవచ్చు. ఈ రహస్యము తెలుసు కొనక పోవటం వలన భగవంతునికి అర్పించటము కష్టమై పోతున్నది.

కనుక భగవంతునికి చిత్తము అర్పితము చేసుకుంటావా నీయొక్క విత్తమంతా నీలోనే వుంటుంది. ఏనాటికైనా నీవు అది అతనికి అర్పితము చేయక తప్పదు. తప్పదు నీవు ఇవ్వక పోతే తానే సమయాన్ని పురస్కరించుకొని తానే తీసుకు పోతాడు. కనుక నీవు తెలిసి భగవంతునికి అర్పితము చేయి. అప్పుడు నీకు తృప్తి, భగవంతునకు అనుగ్రహము కలుగుతుంది. భగవంతుడు ఎప్పుడూ చిత్త చోరుడే. విత్త చోరుడు కాదు. విత్తచోరుల మీరే విత్త చోరుల నుండి చిత్త చోరులుగా మారండి.